వృక్ష హార్మోనులు

1. ప్రాణంతో ఉండే జీవులు పరిసరాల్లోని మార్పులకు అనుక్రియ చూపించే లక్షణం ?

జ. క్షోభ్యత

2. అతి తుక్కువ గాఢతలో పనిచేస్తూ మొక్కల పెరుగుదలను సమన్వయపరిచే పదార్థాలను ఏమంటారు?

జ. పెరుగుదల నియంత్రక పదార్థాలు

3. మొక్కల పెరుగుదల నియంత్రక పదార్థాలు?

జ. ఆక్సిన్‌లు, జిబ్బరెలిన్‌లు, సైటోకైనిన్‌లు, అబ్‌సిసిక్ ఆమ్లం, ఇథిలిన్

4. మొక్కల పెరుగుదలను కొన్ని పదార్థాలు నియంత్రిస్తాయన్న భావనను మొదట ప్రతిపాదించినవారు?

జ. చార్లెస్ డార్విన్

5. కాండం పెరుగుదల వెలుతురు వచ్చే దిశకు ఉంటుందని చూపిన వారు?

జ. చార్లెస్ డార్విన్, ఫ్రాంసిస్

6. మొక్కల పెరుగుదలపై ప్రభావం చూపే రసాయన పదార్థం ఉందని ప్రయోగం ద్వారా నిరూపించిన శాస్త్రవేత్త ?

జ. ఎఫ్.డబ్ల్యూ. వెంట్

7. ఆక్సిన్ అని పేరు పెట్టిందెవరు?

జ. ఎఫ్.డబ్ల్యూ. వెంట్

8. మొక్కల్లో ఆక్సిన్‌లు తయారయ్యే స్థలం?

జ. విభాజ్య కణజాలం

9. పెరుగుదల ప్రోత్సాహక హార్మోనులు ?

జ. ఆక్సిన్‌లు, జిబ్బరెలిన్లు, సైటోకైనిన్లు

10. పెరుగుదల నిరోధక హార్మోన్లు ?

జ. అబ్‌సిసిక్ ఆమ్లం, ఇథిలిన్

11. ఎఫ్.డబ్ల్యూ. వెంట్ ఏ మొక్కల్లో ఆక్సిన్‌లను గుర్తించాడు?

జ. ఓట్ (oat) మొక్కల్లో

12. Indole Acetic Acid అనే రసాయన యౌగికాన్ని సాధారణంగా ఏమంటారు?

జ. ఆక్సిన్

13. సహజంగా ఎక్కువగా ఉండే ఆక్సిన్?

జ. ఇండోల్ అసిటికామ్లం

14. కాండం, వేరు పెరుగుదల, ఫలాలు పెద్దవవడంలో సహాయ పడే ఆక్సిన్ ?

జ. ఇండోల్ అసిటికామ్లం

15. ఆక్సిన్ అంటే?

జ. పెరుగుదల చేసేది అని అర్థం

16. అగ్రకోరకం, పార్శ్వ కోరకాల పెరుగుదలను నిలిపివేయడాన్ని ఏమంటారు?

జ. అగ్రాధిక్యత

17. నాళికా విభాజ్య కణావళిలో కణవిభజనను ప్రోత్సహించే హార్మోన్?

జ. ఆక్సిన్

18. వేరు ప్రారంభానికి సహాయపడే హార్మోన్?

జ. ఆక్సిన్

19. అగ్రాధిక్యతకు కారణమైన హార్మోన్ ?

జ. ఆక్సిన్

20. ఆకులు,కాయలు రాలిపోవడాన్ని నిరోధించే హార్మోను?

జ. ఆక్సిన్

21. కాంతి అనువర్తనం, గురుత్వానువర్తనం అనే చర్యలకు కారణం?

జ. ఆక్సిన్‌లు

22. ద్విదళ బీజ కలుపు మొక్కలను నాశనం చేసే రసాయనం ?

జ. 2,4 –డై క్లోరో ఫీనాక్సీ అసిటికామ్లం

23. అంటు కొమ్మల్లో వేళ్ల ఉత్పత్తిని ప్రోత్సహించే హార్మోనులు?

జ. నాఫ్తలిన్ అసిటికామ్లం, ఇండోల్ బ్యూటైరికామ్లం

24. పక్వానికి రాని ఫలాలు రాలిపోకుండా నిరోధించే హార్మోన్?

జ. ఆక్సిన్

25. కణజాల వర్ధనంలో వేర్లు ఏర్పడడాన్ని ప్రోత్సహించే హార్మోన్?

జ. ఆక్సిన్

26. జిబ్బరెల్లిన్లు కనుగొని వేరు చేసిందెవరు?

జ. యబూట హయాషి

27. జిబ్బరిలికామ్లం అని పెరు పెట్టిందెవరు?

జ. యబూటా సుముకి

28. జిబ్బరెల్లా ఫ్యూజికొరై అనే శిలీంధ్రం నుంచి వర్ధనం చేసిన హార్మోన్?

జ. జిబ్బరిలికామ్లం

29. వరి మొక్కల్లో ‘‘తెలివి తక్కువ మొలక’’ వ్యాధిని కలుగచేసే శిలీంధ్రం?

జ. జిబ్బరెల్లా ఫ్యూజికొరై

30. పొట్టి మొక్కలను పొడవు చేయడంలో తోడ్పడే హార్మోన్?

జ. జిబ్బరెల్లిన్

31. పుష్పించడానికి ముందు కాండం పొడవు పెరగడాన్ని ఏమంటారు ?

జ. బోల్టింగ్

32. కణుపు మధ్యమాలు పొడవు సాగటాన్ని ప్రేరేపించే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

33. బోల్టింగ్‌ను కలుగజేసే పెరుగుదల హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

34. విత్తనాలు లేని ఫలాలు అభివృద్ధి చేయడంలో తోడ్పడే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

35. జిబ్బరెల్లిన్లు మొక్కలో ఎక్కడ ఉత్పత్తి అవుతాయి?

జ. వేళ్లు, కాండాలు, మొగ్గలు, లేత ఆకులు, పిండాలు

36. ఆక్సిన్‌లతో పాటు కణాభివృద్ధి, పత్ర వైశాల్యాభివృద్ధికి దోహదం చేసే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

37. ఆపిల్, పియర్ వంటి ఫలాలను అనిషేక ఫలాలుగా మార్చే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

38. విత్తనం అంకురించే ముందు ఎమైలేజ్, ప్రొటియేజ్, లైపేజ్ ఎంజైంలను స్రవింపజేసే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

39. సుప్తావస్థలో ఉండే విత్తనాన్ని మేల్కొలుపుటకు తోడ్పడే హార్మోన్ ?

జ. జిబ్బరెల్లిన్

40. సారా తయారీలో, బార్లీ విత్తనాల్లో ఎమైలేజ్ చర్యను ఉత్తేజపరిచేది ?

జ. జిబ్బరెల్లిన్

41. బార్లీ విత్తనాల నుంచి ఎక్కువ మాల్టు ఏర్పడడంలో ఉపయోగపడేది?

జ. జిబ్బరెల్లిన్

42. కణవిభజన, కణపొడవు అధికం చేయడానికి తోడ్పడే పదార్థాలను ఏమంటారు?

జ. సైటో కైనిన్‌లు

43. సైటో కైనిన్‌ల ఉత్పత్తి జరిగే మొక్క భాగాలు ?

జ. వేళ్లు, పిండాలు, పెరుగుతున్న ఫలాలు

44. కణవిభజనను అధికం చేసే వాటినేమంటారు?

జ. సైటో కైనిన్‌లు

45. ఆకుల వయోవృద్ధిని ఆలస్యం చేసే హార్మోన్ ?

జ. సైటో కైనిన్‌లు

46. పండుటాకుల సంఖ్యను తగ్గించడం, పుష్పాలను తాజాగా ఉండేటట్లు చేసేది?

జ. సైటో కైనిన్

47. ఆకు కూరల పంటలను తొందరగా ముదిరి పోకుండా, తాజాగా ఉండేటట్లు చేసేది ?

జ. సైటో కైనిన్

48. సైటో కైనిన్ అనే పదాన్ని ప్రవేశ పెట్టిందెవరు?

జ. లీథామ్

49. అగ్రాధిక్యతను తగ్గించేది?

జ. సైటో కైనిన్‌లు

50. DNA, RNA సంశ్లేషణను ప్రోత్సహించే హార్మోన్ ?

జ. సైటో కైనిన్‌లు

51. మానవుని సంయోగ బీజం నుంచి వేరు చేసిన పెరుగుదల హార్మోన్?

జ. సైటో కైనిన్

52. సహజ సిద్ధంగా లభించే సైటో కైనిన్ ?

జ. జియాటిన్

53. రిచ్‌మండ్‌లాండ్ ప్రభావాన్ని చూపే హార్మోన్లు ?

జ. సైటో కైనిన్‌లు

54. సైటో కైనిన్‌లు పత్రాల్లో వార్ధక్యాన్ని తొలగించే క్రియ ?

జ. రిచ్‌మండ్ లాండ్ ప్రభావం

55. కొబ్బరి నీరులో ఉండే సైటో కైనిన్ ?

జ. కైనిటిన్

56. మొగ్గలు, దుంపలు, విత్తనాల సుప్తావస్థను ప్రోత్సహించే హార్మోన్ ?

జ. అబ్‌సిసిక్ ఆమ్లం

57. మొక్కల నుంచి పుష్పాలు, ఆకులు, కాయలు రాలిపోవడానికి కారణం?

జ. అబ్‌సిసిక్ ఆమ్లం

58. మొక్క నుంచి నీటి నష్టం జరగకుండా చేసే హార్మోన్ ?

జ. అబ్‌సిసిక్ ఆమ్లం

59. మొక్క ప్రధాన భాగానికి, ఆకు లేదా పుష్పం లేదా ఫలం మధ్యన వేరుపరచే పొర ?

జ. అబ్‌సిసిక్ లేయర్

60. పక్వానికి వచ్చిన లేదా దెబ్బతిన్న ఫలం నుంచి విడుదలయ్యే వాయువు?

జ. ఇథైలిన్ (Ethylene)

61. అధిక సాంద్రతలో ఆక్సిన్ ఉంటే అది ఏ వాయువు ఏర్పడడానికి దోహద పడుతుంది?

జ. ఇథైలీన్

62. జిబ్బరెలిన్‌ల ఫలితంగా కాండం పెరుగుదలను నిలిపేసి, అడ్డంగా పెరిగేటట్లు ప్రేరేపించే హార్మోన్ ?

జ. ఇథైలీన్

63. ఆకులు, పుష్పాలు, ఫలాలు రాలడాన్ని త్వరితం చేసే హార్మోన్ ?

జ. ఇథైలీన్

64. రబ్బరు మొక్కలో లేటిక్స్ అధికంగా స్రవించేట్లు చేసే హార్మోన్ ?

జ. ఇథైలిన్

65. ఏకలింగ మొక్కల్లో లైంగికత్వాన్ని మార్చేది?

జ. ఇథనాల్

66. శ్వాసక్రియ చరమాంకానికి కారణమయ్యే హార్మోన్ ?

జ. ఇథైలీన్

67. కణజాల వర్ధనంలో వివిధ అవయవాల భేదం ఏర్పడడానికి తోడ్పడేవి ?

జ. ఆక్సిన్‌లు, సైటో కైనిన్‌లు

68. మొగ్గల సుప్తావస్థను మేల్కొలిపే హార్మోనులు?

జ. జిబ్బరెల్లిన్, సైటో కైనిన్, ఇథైలీన్

69. వేళ్ల పెరుగుదలను ప్రభావం చేసే హార్మోనులు?

జ. ఆక్సిన్, ఇథైలీన్

70. మొగ్గల పెరుగుదలను ప్రోత్సహించే హార్మోన్ ?

జ. సైటో కైనిన్, ఆక్సిన్

71. విత్తనాలు లేని ఫలాలనేమంటారు?

జ. అనిషేక ఫలాలు

72. విత్తనాలు లేని ఫలాలు ఏర్పడడానికి ఏ రసాయన పదార్థం ఉపయోగిస్తారు?

జ. జిబ్బరెల్లిన్